


నవభూమి
జిల్లా అనుబంధం
18 ఫిబ్రవరి,2025 మంగళవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in


## రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే

# చంద్రబాబు ఆశయం

- హంద్రీ నీవా ప్రాజెక్టుకు తొలి ఆద్యుడు అన్న ఎన్టీఆరే
- కియా,హంద్రీ నీవా ప్రాజెక్టులు సత్యసాయి జిల్లాకు వరం
- గత ఐదేళ్ల జగన్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం ఫిబ్రవరి 17 నవభూమి** రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకంపల్లి వద్ద రూ. 425 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పనుల్లో బాగా వేగం పుంజుకున్నాయని గుర్తు చేశారు . ముఖ్యంగా కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు తీసుకురావడానికీ తొలి అధ్యుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అదేవిధంగా సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా గొల్లపల్లి ప్రాజెక్టు నీళ్లు రావడం వల్లనే కియా లాంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. కియా, హంద్రీ నీవా ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరమన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదని దీనివల్ల 1 టిఎంసి నీరు పొదుపు అవుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లు నింపడానికి కాలువల ద్వారా నీరు పారిశుపక్కల ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు దీనివల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో వీటి వల్ల సుమారు 6లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. రాయలసీమ మరో కోస్తా ఆంధ్రగా మారి దీనివల్ల వ్యవసాయం పండ్ల తోటలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇలాంటి మంచి పనులు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మాస పుత్రిక అని అభివర్ణించారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అపర భగీరథుడు అని అన్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు రాకతో ఈరోజు అనంతపురం సత్యసాయి జిల్లాల్లో అంతర్జాతీయ పరిశ్రమలు వచ్చాయంటే హంద్రీ నీవా ప్రాజెక్టే కారణమన్నారు. అందుకు ప్రధాన ఆద్యుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే సాధ్యమైందని అన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాలనుంచి జీడిపల్లి రిజర్వాయర్కు కృష్ణా జిల్లాలు తీసుకొచ్చి అక్కడి నుంచి రెండో దశలో గొల్లపల్లి ,మారాలా చెర్లోపల్లి రిజర్వాయర్లను నింపితే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరిగి ఇది మరో కోస్తా ఆంధ్రగా మారుతుందనన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని చెరువులకు సరిపడే నీళ్లు తీసుకురావాలి అంటే ఇలాంటి లైనింగ్ పనులు చేయడం వల్ల కొన్ని టీఎంసీలు నీరు పొదుపు అవుతుందని తెలిపారు. ఈ లైనింగ్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో బిఎస్సార్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ వల్ల కొన్నిచోట్ల బ్రిడ్జిలు లేకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటికి బ్రిడ్జిలు సత్వరమే నిర్మించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు విడుదల చేసే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గానికి రెండు త్రాగినీటి ప్రాజెక్టులు తీసుకొచ్చి త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని కోరారు.

## చేనేత కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి

# కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**



**బాపట్ల - నవభూమి :** చేనేత కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.చేనేత కుటుంబాల జీవన స్థితిగతులను మెరుగుపరుచుటకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముద్ర పథకం కింద చేనేత కుటుంబాలకు చేయూత అందించేందుకు 1,044 మందికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు.ఇప్పటి వరకు 76 మందికి మాత్రమే ఆయా బ్యాంకుల ద్వారా రుణాలు అందాయని తెలిపారు.245 మందికి రుణాలు మంజూరైనాయన్నారు.జిల్లాలో మండలాల వారీగా చేనేత కుటుంబాల సర్వే జరిగిందన్నారు.జిల్లాలో 7794 చేనేత కుటుంబాలు ఉండగా అందులో 7217 కుటుంబాలు యాక్టివ్ గాను 581 కుటుంబాలు ఇనాక్టివ్‌గా ఉన్నాయని సర్వే నివేదిక ద్వారా తెలుస్తుందన్నారు.ఈ కుటుంబాలు 18 బ్యాంకుల పరిధిలోకి వస్తాయని ఎల్.డి.ఎం జిల్లా కలెక్టర్‌కు వివరించారు. 18 బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లకు,గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్‌కు,చేనేత జౌళి సహాయ సంచాలకులకు సర్వే రిపోర్ట్‌ను అందజే యాలని డిఎల్‌డివో అధికారులను ఆయన ఆదేశించారు.సర్వే నివేదిక ప్రకారం సోమవారం నుండి బ్యాంకు అధికారులు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు.రుణాలు మంజూరులో ఆయా చేనేత కుటుంబాలను తనిఖీ చేసినప్పుడు అక్కడ మగ్గాలు లేవని ఎల్‌డిఎం కలెక్టర్‌కు వివరించారు.మగ్గాలు లేని కుటుంబాలు చేనేతకు సంబంధించి ఇతర వృత్తిలో ఉన్నారో తెలుసుకొని వారికి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.రుణాలు మంజూరు చేయుటకు మార్జిన్ మనీ రూ.25 వేలు ముందుగా కట్టాలని,కడితే గాని రుణాలు మంజూరు చేయడం లేదని,సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నందున రుణాలు ఇవ్వడం లేదని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కలెక్టర్‌కు వివరించారు.జిల్లాలో చీరాల,వేటపాలెం,భట్టిప్రోలు,చెరుకూరు,రేపల్లె,మార్టూరు మండలలో నేత కార్మికుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని సర్వే రిపోర్ట్ తెలుపుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ6 మండలాలలోని చేనేత కుటుంబాలను చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు,ఎల్‌డిఎం కలసి వ్యక్తిగతంగా వెళ్లి వారితో చర్చించి రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సిబిల్ స్కోర్ తక్కువగా ఉండి రుణాలు మంజూరు కానటువంటి కుటుంబాలను గుర్తించి వారికి శ్రీనిధి కింద రూ.50 వేల నుండి రూ.60 వేల వరకు రుణాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్‌కు కలెక్టర్ సూచించారు.నూరు శాతం చేనేత కుటుంబాలకు రుణాలు మంజూరు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రక్రియ సమర్ధంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.చేనేతలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచనలు చేశారు.ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు,ఎల్‌డిఎం శివకృష్ణ,డిఆర్‌డిఏ పిడి పద్మ,బాపట్ల డిఎల్‌డిఓ సిహెచ్ విజయలక్ష్మి,చీరాల డిఎల్‌డిఓ పద్మావతి పాల్గొన్నారు.

## ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాగంటి వీరేంద్ర ప్రసాద్ (బబ్బు)మృతి



**దెందులూరు, ఫిబ్రవరి 17** ప్రముఖ రాష్ట్రస్థాయిలో అత్యంత పేరు కలిగిన దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాగంటి వీరేంద్ర ప్రసాద్ (బబ్బు ) సోమవరప్పాడు లోని ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు ఆయన మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు విద్య వైద్య ఆధ్యాత్మిక సాంస్కృతిక రంగాల ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన పార్ధీవ దేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఆయన అంత్యక్రియల్లో పలు రాజకీయ పార్టీలు సినీ ప్రముఖులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ




**కాశినాయన ఫిబ్రవరి 17 (నవభూమి)** చిత్త శౌరి రెడ్డి మోమెరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారం కాశీనాయన మండలంలోని రెడ్డి కొట్టాల , మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు 117 మందికి సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి జి. శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థినులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు స్వయం శక్తితో చిన్న చిన్న వ్యాపారాలతో ఎదగాలి

### ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్. టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని. ఎమ్మెల్యే ధర్మరాజు

**దెందులూరు ఫిబ్రవరి 17** కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రతి ఒక్కరు స్వయం శక్తితో చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని అభివృద్ధి చెందాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు మరియు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగోల ను వినాయక సెంటర్లో రాజ్యలక్ష్మి బోటిక్ లేడీస్ టైలరింగ్ షాపును ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఉంగుటూరు శాసనసభ్యులు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు కలిసి టైలరింగ్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిరి బత్తిన కొండబాబు , కొయ్యలమూడి నాని, ఆగడాలలంక , గుండుగోలను ప్రజలు ,కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.



### కూటమి ప్రభుత్వం గంజాయి

# నిర్మూలనలో వైఫల్యం

◆ ప్రజల భాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యం



**మాడుగుల ఫిబ్రవరి 17 నవభూమి** గంజాయి నిర్మూలనలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని , ప్రజలు బాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యం అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటీ సుమారుగా 1300 మంది కాగా, అక్కడ 2000 మంది ఖైదీలు ఉన్నారు. అందులో 1200 మంది పైబడి గంజాయి కేసుల్లో అరెస్టయిన అమాయక గిరిజనులే ఉన్నారు.దీనిని బట్టే గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు ఏవిధంగా రవాణా చేస్తున్నారో అర్ధమౌతుంది.ఈ కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందు కొచ్చింది.ఆదివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని ప్రకటించారు , కాని ఇది అమలుకు నోచుకోవడం లేదు.ఎన్నికల అనంతరం గంజాయి మీద యుద్ధం పేరుతో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించింది. ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు నరికి కుప్పలు వేసి తగలబెట్టి నట్లు ప్రచారం చేసారు.తరువాత ఆ విషయాన్నే విస్మరించారు.నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికను పక్కాగా అమలు చేసి గంజాయిని నియంత్రించే విధంగా కార్యాచరణ ఉండాలి.మాదక ద్రవ్యాల మత్తుకు యువత బానిస అవుతోంది. దీనిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.స్వయానా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 2022 డిసెంబర్లో ఇదే విషయాన్ని ప్రకటించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ఏకోన్ముఖం గా మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు.దానికి కావాల్సిన ప్రణాళికను సిద్ధం చేసి ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా నియంత్రణ చేయవచ్చు.డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి.మాదక ద్రవ్యాల ముఠాలు అంతర రాష్ట్రాలకు సంబంధించినవి. పాలకుల ఉదాసీనత కారణంగా అవి తమ పనులను యథేచ్ఛగా చేసుకుపోతున్నాయి. కట్టడి చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరించకపోవడంతో వాటి వ్యాపార సామ్రాజ్య విస్తరణకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. గంజాయి పంటను ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో పండిస్తున్నారు. అంతర రాష్ట్ర గంజాయి ముఠాలు విత్తనాల సప్లయి, పెట్టు బడులు, వ్యాపారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. పాలకులు చిత్త శుద్ధితో, గిరిజన ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టడం సాధ్యమౌతుంది. గంజాయి సమస్య సామాజిక సమస్య. దీని మూలంగా అమాయక గిరిజనులు తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసు కుంటున్నారు. ప్రశాంత మైన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు గంజాయి వైపు వెళ్తున్నారు? ఒక వైపున గిరిజన ప్రాంతంలో పండిస్తున్న కాఫీ పంటను జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కీర్తిస్తున్నాయి. మరొక వైపు ప్రకృతి వ్యవసాయానికి ఈ ప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ మిరియాలు, పసుపు, అపరాలు,వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో అమాయక గిరిజనులు సాగు చేస్తున్న గంజాయి వైపు ఎందుకు వెళ్తున్నారో కారణాలు విశ్లేషించాలి. ఏజెన్సీలో ప్రతి ఏడాది గంజాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. సుమారు 20 వేల ఎకరాలలో గంజాయి సాగు అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగుతున్నది.వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తున్నాయన్నది పెద్ద ప్రశ్న.గంజాయి అనేది పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవు తున్నది. గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించు కుంటున్నారు.డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత పోలీసులకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పోర్టు,రైల్వే, బస్సు, కారు, మోటారు బైక్ల మీద రవాణా అవుతున్నాయి. పుట్టిన రోజు వేడుకల నుండి పబ్బుల వరకు ఈ మహమ్మారి విస్తరించింది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు దీనికి బానిసలవుతున్నారు.వీటిని రవాణా చేసే విలాసవంతమైన వాహనాల నుండి సాధారణ వాహనాల వరకు సీజ్ చేయడంతో అవి పోలీస్ స్టేషన్లలో మగ్గుతున్నాయి. చివరికి అంతర రాష్ట్ర ముఠాల మధ్య తుపాకీ కాల్పులు జరిగిన ఉదంతాలు కూడా ఉన్నాయి.దాదాపు 35 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుంతోందని అంచనా. ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలో గంజాయి వస్తోంది.రూ. 5 లక్షల పెట్టుబడి పెడితే రూ.50 లక్షలు వరకు లాభాలు వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.1961లో నార్కోటిక్ డ్రగ్స్ పై జరిగిన నమావేశం లో భారత ప్రభుత్వం కూడా గంజాయి పంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది.అందులో భాగంగానే 1985 లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధి లోకి (ఎన్ఎపిఎస్) తీసుకొచ్చారు. ఉత్పత్తి, రవాణా, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియక పోవడంతో ఆ చట్టంలో అనేక సెక్షన్ల ను ఉపయోగించి అమాయక గిరిజనులు జైలు పాలౌతున్నారు. డబ్బు ఉన్న బడా బాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు.ఇదే వ్యాపారులో స్థిర పడి విస్తరిస్తున్నవారు కూడా ఉన్నారు. దేశంలో ఒక్క ఉత్తరాఖండ్లో మాత్రమే గంజాయిని ప్రభుత్వ షరతులతో సాగు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, జమ్ము కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో పరిశోధన అవసరాల కోసం స్వల్ప విస్తీర్ణంలో గంజాయి సాగుకు అను మతులున్నాయి. ఏ అనుమతులు లేని ఆంధ్ర రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగు జరుగుతుందంటే వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతోనే సాధ్యమని ప్రజల్లో గట్టి నమ్మకం. ఇది ఒక్క రోజులో అయింది కాదు సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండటం వలన వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛందంగా గంజాయి సాగుని అరికట్టాలి.సమగ్ర దృక్పథంతో ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతోనే గంజాయి సాగు నియంత్రణ సాధ్యం. ప్రభుత్వం గతంలో ప్రకటించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. గంజాయి పంటలు లేకుండా చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన కార్యాచరణలో అమాయక గిరిజనులను సంపూర్ణ భాగస్వాములను చేయాలి. గంజాయి పండిస్తున్న చోట ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రజలను మళ్లించాలి. సాగుకు కావాల్సిన విత్తనాలు ఇవ్వాలి.పంటలకు నీరు అందించాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. ఇవి జరగాలంటే ముందుగా ప్రభుత్వ విధానాలలో మార్పు రావాలి.దీంతో పాటు గ్రామ స్థాయిలో వ్యవసాయ, హార్టీకల్చర్, సెరికల్చర్ వంటి శాఖలన్నింటిని అనుసంధానం చేయాలి. యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. ప్రత్యేకంగా స్కిల్ డవలాప్ మేంటు సంస్థలు పెట్టాలి.దీనిని ప్రత్యేక సామాజిక అంశంగా తీసుకొని చిత్త శుద్ధితో వ్యవహరిస్తే పరిష్కార మార్గాలు లభిస్తాయి.దీనికి తోడు ప్రజలు భాగస్వామ్యం చేయడం ద్వారానే ఇది సాధ్యమౌతుంది.ఆ దిశగా ప్రభుత్వ ఆలోచన చేయాలి.అలా కాకుండా గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని పాలకులు చేప్పడంలో అర్థం కాలేదని గంజాయి నిర్మూలించడం ప్రభుత్వ పూర్తిగా వైఫల్యం చేందిందని వెంకన్న స్పష్టం చేసారు.

## కుంభమేళాలో మంత్రి నారా లోకేష్ బ్రాహ్మణి దంపతులు

**దెందులూరు ఫిబ్రవరి 17** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆయన సతీమణి నారా బ్రాహ్మణి ఆయన కుమారుడు దేవాన్ లతో కలిసి సంప్రదాయ బద్దంగా కుంభమేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా కుంభమేళాలో పాల్గొని నదిలో స్నానం చేసి భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయ పద్ధతిని కొనసాగించారు.



## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను గెలిపించాలి







**దెందులూరు ఫిబ్రవరి 17** ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గుండుగోలు గ్రామంలో శాసనమండలి ఎన్నికలలో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన పేరా బత్తుల రాజశేఖర్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరిన ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ , ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు , మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మరియు పరిశీలకులు వి.ఎస్.ఎస్ సత్యనారాయణ మూర్తి యాదవ్ . ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కి స్వాగతం పలికిన బొల్లినేని వెంకట రామారావు

**నెల్లూరు,ఫిబ్రవరి 17,(నవభూమి)::**ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పోకు విచ్చేసిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కి రేణిగుంట విమానాశ్రయంలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు,ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు స్వాగతం పలికారు.



# దిడ్ల వీర రాఘవులు అఖండ విజయం

## చేకూర్చాలని జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ పిలుపు

◆ సామాన్యులకు అందుబాటులో ఉండే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వీర రాఘవులు గెలుపునకు ప్రజాసంఘాల కృషి

**దెందులూరు . ఫిబ్రవరి17:-** ఉద్యోగ,కార్మిక సంఘాలు మరియు ప్రజా సంఘాల బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ కోరారు.ఈ సందర్భంగా సోమవారం నాడు దెందులూరు మండలం పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి గ్రాడ్యుయేట్ ఓటర్లుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాసనమండలలో ప్రజా సమస్యలు, ఉద్యోగ కార్మిక సమస్యలు, నిరుద్యోగుల యొక్క సమస్యలను వినిపించేందుకు బలమైన అభ్యర్థుల అవసరమన్నారు. అలాంటి వారిలో మొదటి వరసలో దిడ్ల వీర రాఘవులు ఉంటారని తెలిపారు. ఇప్పటికే 40 ఏళ్ళు పాటు ప్రజా ఉద్యమంలో ఉండే ఉద్యోగ, కార్మికుల జేఏసీలో కీలక పాత్ర పోషించిన రాఘవులకు కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. వారి సమస్యలపై పోరాడిన అనుభవాలు ఉన్నాయన్నారు. కాబట్టి వీర రాఘవులు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంత పేదల యొక్క సమస్యలను చట్టసభల్లో వినిపించడంతోపాటు ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ఉద్యమాలు నిర్వహించడంలో ఒక ముఖ్య పాత్ర రాఘవులు



పోషిస్తారని తెలిపారు. కాబట్టి సామాన్యులకు అందుబాటులో ఉండే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఈనెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీర రాఘవ లకు గ్రాడ్యుయేట్స్ అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి నాగేంద్ర, పి.ఆనందరావు, సామ్యూల్, రాజు, జాన్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక” అర్జీల పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

◆ ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన

◆ ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

◆ జిల్లా అధికారులు వారి పరిధిలో ఒక అర్జీని వ్యక్తిగతంగా పరిష్కరించాలి

**అనంతపురం, ఫిబ్రవరి 17 .నవభూమి** రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ, డిఆర్ఓ ఎ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 360 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, వచ్చేవారం, ఆ తర్వాత మిగిలిన నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీలకు పరిష్కారం 70 - 80 శాతం ఉందని, దానికి మరింత పెంచాలన్నారు. ఈవారం నుంచి జిల్లా అధికారులు వారి పరిధిలో ఒక అర్జీని వ్యక్తిగతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వారంలో వచ్చిన దరఖాస్తులలో ఒక దానిని పరిష్కారం చేసి, పరిష్కరించాక అర్జీదారుని స్పందన ఎలా ఉంది అనేది జిల్లా అధికారుల గ్రూపులో పోస్ట్ చేయాలన్నారు. ఈనెల రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, పీజీఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ వాట్సప్ గవర్నెన్స్ మొదలు పెట్టారని, రాబోయే రోజుల్లో వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వస్తున్న సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛభారత్, జీఎస్డబ్ల్యుఎస్ కింద సర్వే పూర్తిచేయాలని, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్, తదితర అంశాలపై సర్వే చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, నాణ్యతగా వాటిని పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, డిసిఓ అరుణకుమారి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# దేశంలో ఏపీ అగ్రగామిగా నిలవాలని దేవుణ్ణి కోరుకున్నా

## ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం ఆరోగ్యంగా ఉండాలని భగవాన్ శ్రీసత్యసాయి బాబా ను మొక్కుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## పుట్టపర్తిలో లింగార్చన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె ఎమ్మెల్యే సింధూర రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 17 నవభూమి** దేశంలోని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. సోమవారం పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అష్టోత్తర షష్ఠ సహస్ర సాయి సాయిశ్వర లింగార్చన కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా లింగార్చన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని ఆ దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సత్యసాయిబాబా ఆశీస్సులు ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సత్య సాయి బాబా మానవాళికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యసాయి ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మాదకద్రవ్యాలు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**ఆత్మకూరు ఫిబ్రవరి 17 నవభూమి:** మాదకద్రవ్యాల వినియోగం వల్ల జీవితాలు నాశనం అవుతాయని ద్విచక్ర వాహనాలు నడిపే యువత నిబంధనల పాటించాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ తెలిపారు.నెల్లూరు జిల్లా ఆత్మకూరు బి ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు లో ఆయన పాల్గొన్నరు . ఈ సందర్భంగా సి.ఐ గంగాధర్ పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ నరసింహనాయుడు ఈ సందర్భంగా సిఐ గంగాధర్ను శాలవతో సత్కరించారు . వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు.







## సెంట్రల్ యూనివర్సిటీని ఆకస్మిక

# తనిఖీ చేసిన ఎంపీ అంబికా

- ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు చాలా బాధాకరం
- వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ కోరి బాధ్యతారహితంగా వ్యవహరించిన
- పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటాం ఎంపీ అంబికా



**అనంతపురం ఫిబ్రవరి 17 నవభూమి** బుక్కరాయసముద్రం మండలం జంతలూరు లోని సెంట్రల్ యూనివర్సిటీ నందు గత కొన్ని రోజులుగా విద్యార్థులు మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ , శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.అంబికా లక్ష్మి నారాయణ యూనివర్సిటీ కి చేరుకొని విద్యార్థులు తో స్వయంగా వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల కల్పనలో యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదంటూ, నిన్న జరిగిన సంఘటన మొదటి సారి కాదని, ఇదే సంఘటన డిసెంబర్ 8 న కూడా జరిగిందని,ఈ విషయం మీద అప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కి ,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర కి,ప్రధాని కి లేఖ రాశానని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొకసారి సంబంధితకేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ.కోరి నిర్లక్ష్యం మీద, గతంలో జరిగిన సంఘటన పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.అలానే విద్యార్థుల భద్రతా దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత విషయంలో తగిన సూచనలు చేయడం జరిగింది. 24 గంటలు సీసీటీవీ



ద్వారా నిఘా ఉంచాలని, అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని పక్షం లో కాంట్రాక్టర్ ను మార్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలి:సిఐటియు

**మాడుగుల ఫిబ్రవరి 17 నవభూమి** వి.మాడుగుల మండలంలో అంగన్వాడీ యూనియన్ పిలుపులో భాగంగా సోమవారం జీతాలు పెంచాలని మిని సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని అంగనవాడి ప్రాజెక్టు వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన కార్యక్రమం చేశారు.అనంతరం అంగన్వాడి ప్రాజెక్టు అధికారిణి సి.డి. పి.ఓ శ్రీ దేవి కి వినత పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ సెక్రెటరీ జానకీ యూనియన్ ప్రెసిడెంట్ ఆర్.రామలక్ష్మి , ఎన్.కొండాజి , బి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ లు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ చేశారు.గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్ర సందర్భంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని, సుదీర్ఘ పోరాట సందర్భంలో జులైలో వేతనాలు పెంచుతామని , అలాగే మరో పదకొండు రకాల డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు విన్నవించుకున్నామని, కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు.ధరల విపరీతం గా పెరుగుతున్నప్పటికీ 2019 నుండి ఈనాటి వరకు అంగన్వాడి కార్మికుల జీతాలు పెరగలేదని కానీ వారిపై ప్రభుత్వం అనేక రకాలుగా యాప్ల పేర్లతో, నూతన విధానాలతో పని భారాలు పెంచుతుందే తప్ప ఆర్థిక కష్టాలు మాత్రం గుర్తించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలు గ్రాడ్యుయేట్లకు అర్హులేనని 2022 లోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టో లో అంగన్వాడీ లకు గ్రాడ్యుట్ అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు పూర్తిగా విస్మరించారని అన్నారు.మినీ సెంటర్ల ను మెయిన్ సెంటర్లు గా మార్చాలని ప్రభుత్వ సర్వేలు నివేదికలు అందిస్తున్న ప్రభుత్వం మాత్రం జీవోను విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ప్రభుత్వం 7వేల రూపాయలు వేతనం వస్తున్న అంగన్వాడీ లకు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు.ఒకవైపు సంక్షేమ పథకాలు అంగన్వాడీ లకు అందివ్వాలని అనేక సర్కిల్ లో ఉన్నప్పటికీ ప్రభుత్వం మోసం చేస్తుందని, అలాగే అంగన్వాడి మరణనంతరం దహన సంస్కరణ కార్యక్రమాలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మినిట్స్ కాపీలో ఉన్నప్పటికీ, దానిని అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్పుకోగ కేవలం 15 వేల రూపాయలు మాత్రమే అందివ్వడం దుర్మార్గమని, పేదలకు ఇచ్చే పరిహారంలో కూడా ఐదు వేల రూపాయలు తగ్గించి ఇవ్వడం ప్రభుత్వం.కావున పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు, టిఏ బిల్లులు, కావెంట్, ఈవెంట్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి లేకుండా నిలిచిపోయాయని వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రానున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సమస్యలపై చర్చించాలని, అంగన్వాడి జీతాలు పెంచాలి, మినీ లకు జీవోలు విడుదల చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, సంక్షేమ పథకాలు, గ్రాడ్యుయేట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఇరట నరసింహమూర్తి,ఆర్.దేముడునాయుడు కె.భవాని అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# తన మేనమామ గ్రామమైన పోతునూరులో సందడి చేసిన మాజీ మంత్రి మాగంటి బాబు







**దెందులూరు ఫిబ్రవరి 17** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి. మాజీ ఎంపీ మాజీ శాసనసభ్యులు జిల్లా టైగర్ గా పిలవబడిన మాగంటి రవీంద్రనాథ్ చౌదరి. వరలక్ష్మి దంపతుల కుమారుడు మాగంటి బాబు తన మేనమామ గ్రామమైన దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో ఉదయం దెందులూరు నియోజకవర్గం పోతునూరు గ్రామంలో తన మేనమామ శ్రీ కొమ్మారెడ్డి రాజబాబు శ్రీమతి అమ్మాజీ గార్లను పరామర్శించి, ఆహ్లాదంగా గడిపి తను చిన్నవయసులో ఆడుకున్న అరుగులమీద కూర్చొని మేనమామతో నాటి సంగతులు ముచ్చటించిన మాజీ మంత్రి వర్యులు మరియు ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీ మాగంటి బాబు. సరదా గా గడిపారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయానికి కృషి

**ఉప్పలగుప్తం (నవభూమి)** సోమవారం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పేరా బత్తుల రాజశేఖర్ ఎన్నికల ప్రచారం నిమిత్తం అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం పంచాయతీ కుటమి నేతలు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును పేరా బత్తుల రాజశేఖర్ వేసి గెలిపించమని అభ్యర్థించి కోరడమైనది. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, ఉప్పలగుప్తం మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, నీటి సంఘం అధ్యక్షులు, మోటూరి రవిశంకర్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, చిక్కం వెంకటకృష్ణ, రవణం మధు, చిక్కం ఉమేష్, పేయ్యాల దుర్గారావు,చిక్కం భీముడు, నాగులపల్లి పాపయ్య రాజు,మధుర ప్రతాప్, సలాది శ్రీనివాసరావు, కోడి శివ, గాలి దేవర సురేష్, బిక్కిన ఏసు, రాయి శివ, మధుర రాజేష్, చిక్కం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు





## ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో

# గెలిపించాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా విద్యాసంస్థల్లో ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే
- ఆలపాటి గెలుపు ఆవశ్యకతను ఉపాధ్యాయులు, పట్టభద్రులకు వివరించిన ఎమ్మెల్యే రాము







**గుడివాడ ఫిబ్రవరి 17:** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మాంటిసోరి, టౌన్ హై స్కూల్ తదితర విద్యాసంస్థలకు వెళ్లిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము... ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా పట్టభద్రులకు ఆలపాటి రాజా గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ... ప్రచార కరపత్రాలను అందచేశారు.ఆలపాటి రాజా లాంటి మంచి వ్యక్తి శాసనమండలిలోకి అడుగుపెడితే... పెద్దల సభకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. ప్రధానంగా గుడివాడ అభివృద్ధికి ఆయన సహకారం ఉంటుందన్నారు. ప్రజల మంచి కోసం పట్టభద్రులందరూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు నూకాలమ్మ, టీడీపీ నాయకులు అడుసుమిల్లి శ్రీధర్ ,మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి , టౌన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధిపై అవగాహన కల్పించాలి


జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ వ్యాప్తిని ఆరికట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన అభా కార్డుల నమోదు ప్రక్రియ,గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధి వ్యాప్తిపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీడియో సమావేశం నిర్వహించారు.ప్రాణాంతకమైన గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధికి జిల్లా వాసులు గురిగాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రధానంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు,వసతి గృహాలలోని విద్యార్థులకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు.కోడి పేగులలో ఉండే బ్యాక్టీరియా ద్వారా గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధి మనుషులకు వస్తుందన్నారు.కోడి మాంసం విక్రయించే విక్రయదారులు జాగ్రత్తలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కోడి నుంచి తీసే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయరాదని,జల వనరులు కలుషితమయ్యే ప్రాంతాలలో వాటిని ఉంచరాదని హెచ్చరించారు.కలుషితమైన తాగునీరు, కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడంతోనే వ్యాధి వస్తుందని చెప్పారు.వ్యాధి లక్షణాలు గుర్తించడంపై అవగాహన కల్పించాలన్నారు.వ్యాధి సోకినట్లైతే మూడు రోజులపాటు తగ్గకుండా జ్వరం వస్తుందని,తీవ్రమైన నీరసం,డయేరియా, పక్షవాతం,నరాలు సచ్చుపడటం,చేతి వేళ్ళు లేదా కాలు వేళ్ల దగ్గర నుంచి స్పర్శ క్రమేపి కోల్పోవడం వంటివి సంభవిస్తాయన్నారు.లక్షణాలు కనపడిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. బ్యాక్టీరియా సోకి వ్యాధిగ్రస్తులైన ప్రభుత్వం ప్రత్యేక వైద్యం అందిస్తుందని కలెక్టర్ చెప్పారు. గుంటూరు జిజిహెచ్‌లో ప్రత్యేక కేంద్రం,ప్రకాశం జిల్లా ఒంగోలు రిమ్స్‌లో ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.బాపట్ల జిల్లాలో ఏ ఒక్కరి ప్రాణానికి హాని కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.కోడిలో నుంచి వచ్చే బ్యాక్టీరియా ప్రజలలోకి రాకుండా నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.చికెన్ మాంసం 100 డిగ్రీల వేడిమిలో ఉడికించి నట్లయితే బ్యాక్టీరియా పూర్తిగా చనిపోతుందనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేసే తాగునీటిని మరింతగా శుభ్రపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు.కలుషితమైన తాగునీరు,ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు.బాగా కాచి,వడకట్టిన తాగునీటినే తాగాలని ఆయన చెప్పారు.చెరువులలో తాగునీరు కలుషితం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు.అభా కార్డుల నమోదు ప్రక్రియ పది రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.ఇప్పటి వరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 85శాతం సర్వే పూర్తి అయ్యిందన్నారు.వేటపాలెం,కర్లపాలెం, యద్దనపూడి మండలాలలో ఈ ప్రక్రియ జాప్యంపై ఆరా తీశారు.సత్వరమే నూరు శాతానికి ఈ ప్రక్రియ చేరుకునేలా మండల స్థాయిలో ఎంపీడీవోలు,ఎంఈవోలు,వైద్య అధికారులతో బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు,వసతి గృహాలు,అనాథ ఆశ్రమాలలోని విద్యార్థులు,అనాథలకు అభా కార్డుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఎన్‌సిడిసి సర్వే వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.చిన్నగంజాం,నిజాంపట్నం,ఇంకొల్లు, జెపంగులూరు మండలాలలో సర్వే వెనుకబాటుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాపట్ల జిల్లాలో కిడ్నీ డయాలసిస్ కేసులు 1,010 ఉన్నాయన్నారు.డయాలసిస్ కేంద్రం నూతనంగా ఏర్పాటు చేయడానికి తక్షణమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.ప్రకృతి వైద్యం ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా, అయితే అధికారులు తమ సేవలు వ్యాప్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్,డీఈవో పురుషోత్తం,మండలాల నుంచి ఎంపీడీవోలు, ఎంఈవోలు,సిడిపివోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న కడప వైఎస్ అవినాష్ రెడ్డి

**కాశినాయన ఫిబ్రవరి 17 ( నవభూమి)** కలస పాడు మండలం తెల్లపాడు మాజీ సర్పంచ్ రమణ రెడ్డి, నూతన గృహ ప్రవేశంలో కడప వై ఎస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని నూతన గృహం ప్రారంభించారు . వీరితో పాటు బద్వేల్ నియోజగక వర్గం %వీ . ా . జ% డీసి గోవిందా రెడ్డి మండల , గురివి రెడ్డి బద్వేల్ తాలుకలోని అన్ని మండల వైయస్సార్ పార్టీ నాయకులు , కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నారు.

## మార్చి 4న మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం



**మాడుగుల ఫిబ్రవరి 17 నవ భూమి** : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు శ్రీ మాడుగుల మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ కార్యక్రమం మార్చి 4 వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు కమిటీ ప్రతినిధులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున గ్రామ ప్రజలు భక్తులు గ్రామ చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కి మొక్కులు చెల్లించుకునీ అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## అర్జీలపై అధికారులందరూ ప్రత్యేక దృష్టి పెట్టాలి.. పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్

**నెల్లూరు,ఫిబ్రవరి 17,(నవభూమి)::** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను సునిశిత పరిశీలన చేసి పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,జడ్పీ సిఇవో విద్యారమ,డిఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారానికి వాటిపై సునిశిత పరిశీలన అవసరమన్నారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని,వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 172, మున్సిపల్‌శాఖకు సంబంధించి 48, పోలీసు శాఖకు సంబంధించి 60,సర్వే 72 పంచాయతీరాజ్‌శాఖ 29 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి.



# సాగు భూములలో ఇటుక బట్టీలు దందా...

# ఇష్ట రాజ్యం...

- ఇటుకుల బట్టి ప్రమాదాలలో మరణించిన కూలీపై సమగ్ర విచారణ జరిపించాలి
- అక్రమ ఇటుకలు బట్టిలు యజమానిలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా,వినతి: ఏఐటియుసి




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 17 (నవభూమి):** అక్రమ ఇటుక బట్టీలు సాగు భూములలో అక్రమార్కులు యధాచగా ఇటుకుల బట్టి ఏర్పాటు చేసుకుని పంట భూములను నాశనం చేస్తున్న ఇటుకుల బట్టి వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు తిమ్మగురుడు, వీరేష్, నరసింహారెడ్డి,మాట్లాడుతూ ఎమ్మిగనూరు శివార్ లో జాతీయ రహదారి 167 లో ముగితి,చెన్నాపురం, ముగితి ఫారం, కోసిగి రహదారి, ధర్మాపురం, గూడూర్ రహదారి, కర్నూల్ రోడ్ వద్ద ఇటుకుల బట్టీలు యజమానులు ప్రభుత్వ నిబంధనాలను గాలికి వదిలి ఇటుకల తయారీకి ఇష్ట రాజ్యాంగ బట్టీలను నిర్వహిస్తున్నారు. కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు మున్సిపాలిటీ ట్రేడింగ్ లైసెన్సులు,జాతీయ రహదారి కి దూరంగా ఉండాలని నిబంధనలను ఇటుకుల బట్టి యజమానులు పాటించడం లేదని వారు తెలిపారు. అదేవిధంగా ఇటుకుల తయారీదారులు పరిశ్రమల, గనులు,రెవెన్యూ,కార్మిక, విద్యుత్,రవాణా, శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలనీ కానీ ఇవేవీ పట్టించకుండా కొన్నిబట్టి యజమానులు ధనేర్జన దేంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఇటుకులను తయారు చేయడానికి ఒప్పంద కూలీలను ఒడిశా,బీహార్, వంటి రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనిచేయించడం జరుగుతుందని, ఆ కూలీలకు భద్రత భీమా, ఇల్లు సౌకర్యం, బాల కార్మికులకు దూరంగా పెట్టడం వంటి నిబంధనలో ఎక్కడ పాటించడం లేదని, కార్మిక చట్టప్రకారం ప్రతి బట్టి యజమాని పురపాలక సంఘంలో ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని వారు గుర్తు చేశారు. ఇటుకుల బట్టి తయారుదారులకు కొంతమంది రాజకీయ నాయకులు అండ దండాలతో వీరి వ్యాపారం మూడు పూలు,ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని, కాబట్టి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిలను తక్షణమే తొలగించాలని,అదేవిధంగా ఆ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. గతంలో ఇటుకులు బట్టిలో 8మంది మృత్యువాతపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వెంకటగిరి,ముగతి ఫారం బోడుబండ గ్రామాల సమీపంలో బట్టీల్లో గతంలో ప్రమాదాలకు గురై పలువురు మృతి చెందారని అంతేకాకుండా రేకుల షెడ్డులో నివసిస్తూ రాత్రి వేళ విద్యుదఘాతంతో 3 మరణించడం జరిగిందని, ఒక వ్యక్తి బట్టీలో ఇటుకలను తీస్తుండగా 1 చనిపోయారని ఇలా ఇప్పటికీ 8 మంది మరణించిన సంబంధిత అధికారులు వాటిలో కనీస తనిఖీలు కూడా చేసిన దాఖలు లేవు. కాబట్టి ఇప్పటి నుంచి అధికారులు తనిఖీలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరేష్, లోకేష్, మల్లికార్జున గౌడ్, మాలిక్, ఖాజా, నరసింహులు, రాము, నరసప్ప, గోపాల్,నాగరాజు, హనుమంతు, ఖాదర్, విష్ణు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామాలయ శివాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పూట్టా మహేష్ యాదవ్,పలువురు ప్రముఖులు
- రాఘవ ఎస్టేట్స్‌లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**దెందులూరు ఫిబ్రవరి 17** ఏలూరు పరిధిలోని వట్లూరు దాటిన తర్వాత రాఘవ ఎస్టేట్స్ లో ఉన్న నూతనంగా నిర్మించిన రామాలయం శివాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా కనులు పండుగ నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా తెల్లవారుజామున వేద పండితుల నడుమ విగ్రహాలను సుముహూర్తాన ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ కుమార్ యాదవ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ జోన్ రైల్వే బోర్డు నెంబర్ దెందులూరు మాజీ జడ్పిటిసి ముమ్మడి చింతయ్య సక్కుకుమారి. దంపతులతో కలిసి ఎంపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో విగ్రహాలను జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింతయ్య యాదవ్ సక్కుకుమారి దంపతులు ప్రతిష్ఠించారు. నందిశ్వరుని ప్రతిష్టాను మైనర్ ఇరిగేషన్ డి ఇ పిడుగు గనిరాజు శ్రీమతి రమ్య దంపతులు. బులుసు పవన్ కుమార్ (బన్ని ) హిమం బిందు దంపతులు శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయపద్ధంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్వీట్ మ్యాజిక్ సంస్థ అధినేత శ్రీకాంత్.శైలజా దంపతులు విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్వామివారిని దర్శించుకున్నారు. ప్రముఖులు తాండ్ర శ్రీకాంత్ . శైలజ దంపతులు. గార్లపాటి తులసి శ్రీ. దంపతులు. చిట్టూరి శ్రీనివాస్ మాధవి దంపతులు. అల్లూరి శ్రీనివాస. నరేష్. పుల్లయ్య నాయుడు. ఆలూరి రమేష్. మద్దాలి వాణిశ్రీ సత్తిబాబు దంపతులు. దేవి వరప్రసాద్ సువర్చన దంపతులు రుపేవర్మ దంపతులు ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఆవును కాపాడిన గ్రామస్తులు




**కాశినాయన ఫిబ్రవరి 17 (నవభూమి) :** మండలంలోని కత్తెర గండ్ల పంచాయితీ చెన్నవరము గ్రామము శివాలయంలో , ఆవు మాయ వెయ్యలేక ఇబ్బంది పడుతుంటే స్థానికులు గ్రామస్తులు గమనించి సంబంధిత అధికారులకు సమాచారం చేరవేస్తే అధికారులు స్పందించలేదు అని స్థానికులు తెలిపారు . తరువాత చాలా సేపటికి వెటర్నిటీ అధికారులు స్పందించి కాపాడటం జరిగింది

## నూతన వధూవరులకు కలెక్టర్,పలువురు ఆశీస్సులు



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో బాపట్ల నియోజకవర్గ ఆంధ్రజ్యోతి పత్రిక ఇన్‌చార్జ్ బొద్దుకూరి ధనరాజ్ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు రత్న కిరీటి,నవీన్ కుమార్‌లను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్,ఆర్డీఓ గ్లోరియా,తహశీల్దార్ సలిమా,ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,గంటా అంజిబాబు,ముప్పలనేని శ్రీనివాసరావు,గుండ్రెడ్డి శివ,పఠాన్ రాజేష్,పేరలి సునీల్,కాగిత సుధీర్ బాబు,బాపట్ల పార్లమెంట్ టీడీపీ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ, ఐనంపూడి షాలెంరాజు తదితురులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆలపాటిని అత్యధిక మెజార్టితో గెలిపించాలి

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల - నవభూమి :** ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో సోమవారం పట్టణంలోని భీమావారిపాలెం పార్క్ దగ్గర నుండి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బాపట్ల జిల్లా బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బిజెపి పట్టణ అధ్యక్షులు బ్రంహ్మాండం బాల నారాయణ,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.



# ఎలాంటి ఆందోళన వద్దు

- ◆ యూనివర్శిటీలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం
- ◆ సెంట్రల్ యూనివర్శిటీలో అమ్మాయిల భద్రత చర్యలు వెంటనే చేపడతాం
- ◆ యూనివర్శిటీలో స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నాం
- ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
- ◆ సెంట్రల్ యూనివర్శిటీని పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులు,అధ్యాపకులతో వేరువేరుగా
- ◆ సమావేశం నిర్వహించి వివరాలు ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం, ఫిబ్రవరి 17 : నవభూమి** సెంట్రల్ యూనివర్శిటీలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని, విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం బుక్కరాయసముద్రం మండలంలోని జంతులూరు వద్దనున్న ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్శిటీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులతో వేరువేరుగా సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ వివరాలు ఆరా తీశారు. తదనంతరం జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం నిర్వహించామని, యూనివర్శిటీలో సౌకర్యాలు బాగా లేకపోవడం వల్ల, సెక్యూరిటీ సమస్యలున్నాయని మీడియాలో రావడంతో వెంటనే అధికారులను ఇక్కడికి పంపించడం జరిగిందన్నారు. స్థానిక తహసిల్దార్, సిఐ, ఆర్డిఓ, డిఎస్పిలు ఇక్కడికి చేరుకున్నారన్నారు. తాను, జిల్లా ఎస్పీ ఇక్కడికి రావడంతో విద్యార్థులు తమకు కొన్ని సమస్యలు చెప్పుకోవాలని అనుకున్నారని, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో తాము మాట్లాడడం జరిగిందన్నారు. ఇక్కడ రెండు పెద్ద సమస్యలు ఉన్నాయని, ఇది కొత్త యూనివర్సిటీగా ఏర్పాటు అవుతోందని, నిర్మాణంలో ఉందని, 491 ఎకరాలలో ఏర్పాటు అవుతోందని, ఇక్కడ వివిధ దశలలో పనులు జరుగుతున్నాయన్నారు. బాలికల హాస్టల్ లో సేఫ్టీ మరియు సెక్యూరిటీ అనేది యూనివర్సిటీ వారు ఏర్పాటు చేయాల్సినదని, అయినా సరే విద్యార్థినీల సేఫ్టీ మరియు సెక్యూరిటీ అనేది చాలా ముఖ్యమైనదన్నారు. అమ్మాయిల భద్రత అంటే ముఖ్యమైనదిగా చూస్తాం కాబట్టి అందుకు వెంటనే చర్యలు చేపడతామన్నారు. సౌకర్యాల కల్పనకు సంబంధించి అకడమిక్ సౌకర్యం, ఫ్యాకల్టీ ఏర్పాటు, లాంటి వాటిపై వివరంగా మాట్లాడుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామనే నమ్మకాన్ని ఇవ్వడం జరిగిందని, ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి అనే విషయమై యూనివర్సిటీకి లిఖితపూర్వకంగా కూడా రాయడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీలో స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇందులో యూనివర్సిటీ తరఫునుంచి కొంతమంది అధ్యాపకులు, విద్యార్థులు, డేస్ స్కాలర్స్ , హాస్టల్ విద్యార్థులు ఉంటారన్నారు. స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం ఏర్పాటు చేయడం వల్ల సమావేశాలు నిర్వహించుకుని ఇలాంటి సమస్యలు పరిష్కరించుకోవచ్చున్నారు. హాస్టల్ కి యాక్సెస్ కంట్రోల్ చేయడం, అదనంగా సెక్యూరిటీ




కావాలనుకోవడం, ఇలాంటివి పెట్టుకోకపోవడం వల్ల కమ్యూనికేషన్ లో గ్యాప్ అనేది కనపడిందని, అది కూడా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. మే నెల వరకు సెంట్రల్ యూనివర్సిటీలో పరీక్షలు ఉన్నాయి కాబట్టి స్థానిక తహసిల్దార్ పుణ్యవతి ప్రతివారం వచ్చి యూనివర్సిటీని తనిఖీ చేసి విద్యార్థులతో ఇంటరాక్ట్ అవడం జరుగుతుందని, హాస్టల్ వద్ద జరుగుతున్న నిర్మాణాలు ప్రాధాన్యతగా పూర్తి చేయడం చేయాలని, దీనిని పర్యవేక్షణ చేస్తారన్నారు. అలాగే అధ్యాపకులతో కూడా సమావేశం నిర్వహించామన్నారు. విద్యార్థులకు కూడా ఎలాంటి ఆందోళనకు గురికావద్దని తెలియజేశామని, పరీక్షలపై దృష్టి సారించాలని చెప్పామన్నారు. ఇక్కడికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు వచ్చారని, చాలా ఉత్తమ విద్యార్థులు ఉన్నారని, యూనివర్సిటీలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామన్నారు.హాస్టల్ భవనం నిర్మాణంలో ఉంది కాబట్టి సెక్యూరిటీ మరియు ప్రైవసీ ఇబ్బంది కలుగుతోందని విద్యార్థినీలు చెప్పడం జరిగిందని, ఇందుకోసం వర్క్ టైమింగ్స్ ఏర్పాటు చేస్తున్నామని, రాత్రిపూట కన్స్ట్రక్షన్ వర్క్ అనేది ఉండదని, ముందు ప్రాధాన్యతగా హాస్టల్లో పనులు పూర్తి చేస్తామని, అలాగే మహిళా అధికారులను కూడా పంపిస్తామన్నారు. జిల్లా ఎస్పీ సెక్యూరిటీ ఆడిట్ చేయిస్తున్నారని, అందులో ఈరోజు మహిళా ఎస్పై కూడా వచ్చారని, తహసిల్దార్ కూడా స్వయంగా వెళ్లి వాష్ రూమ్ లను పరిశీలన చేశారన్నారు. సంపూర్ణమైన ప్రైవసీపరంగా ఆడిట్ అనేది జరిగిందన్నారు. అదే కాకుండా సెక్యూరిటీ ఆడిట్ అంటే సీసీ కెమెరాలు హాస్టల్ చుట్టుపక్కల నాలుగు దిశలలో కెమెరాలు ఏర్పాటు, వాటికి పవర్ బ్యాకప్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని, వాటికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ఇలా పలు సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం అనేది ఉంటే ఇలాంటివి వారి స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. యూనివర్సిటీలో సిస్టం మరింత బలోపేతం కావాలన్నారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు వచ్చినా వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఇక్కడ భనవ నిర్మాణాలు మూడు దశల్లో చేశారని, అవసరమైన భూమి, విద్యుత్ సమస్యలు, ఇతర సమస్యలు ఖచ్చితంగా పరిష్కారం చేస్తామన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, ఫిర్యాదు ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేస్తామన్నారు. ఇంతకుముందు యూనివర్సిటీలో జరిగిన మొదటి ఘటనపై కేసు నమోదు అయిందని, దానిపైన ఇన్వెస్టిగేషన్ పురోగతి జరుగుతోందన్నారు. ఇంతకుముందు ఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాలు, లైటింగ్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, లాంటి విషయమై కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందని, వాటిలో కొన్ని అమలు చేయడం జరిగిందని, మరికొన్ని అమలు చేస్తామని చెబుతున్నారన్నారు. అది కాకుండా పూర్తిస్థాయి సెక్యూరిటీ ఆడిట్ ఈరోజు రాత్రికి, రేపటికి పూర్తి చేయడం జరుగుతుందని, దానిని అమలు చేసేందుకు వీసీకి వివరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ డీన్ ఎన్.కోరి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ వెంకటేశులు, తహసిల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చల్లగా ఉండాలని పంచకోసు రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

### బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఓంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి17** మన తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుతూ సోమవారం చీటకోడూర్ పంచ చకోసు రామలింగేశ్వర స్వామి గుడిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమాల్లో సోషల్ మీడియా కన్వీనర్ వంగపల్లి.కుమార్,మాజీ సర్పంచ్ ఎల్ల బోయిన.కొంరయ్య,. బాలరాజు,మారగోని.మధు,గిరబోయిన.సుధాకర్,బైరు.కృష్ణం రాజు, గండీ.విజయ్,శ్రీకాంత్, మాజీ గ్రామ ఉపాధ్యక్షులుకూకుట్ల.యాదగిరి, గోపగాని.వెంకటేష్,తదిదరులు పాల్గొన్నారు.

## కోమటిగూడెం గ్రామ కార్యదర్శిపై అదనపు కలెక్టర్ చర్యలు తీసుకోగలరు

### సిఐటీయు నాయకుల ఆధ్వర్యంలో జేసికి వినతి పత్రం అందజేత

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 17**జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కోమటిగూడెం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి సంతోష్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపుకలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,కోమటి గూడెంలో గ్రామ మల్టి పర్సన్ వర్కర్గా పనిచేస్తున్న గాధారి.భిక్షపతిని కార్యదర్శి.అకారణంగా తొలగించినట్లు తెలిపారు.ఇట్టి విషయంపై అదనపు కలెక్టర్ ప్రత్యేక.చొరవతో పరిష్కరించి కార్యదర్శిపై చర్యలు తీసుకొని నిరుపేద కుటుంబానికి చెందిన గ్రామ మల్టి పర్సన్ భిక్షపతిని తిరిగి విధుల్లోకి తీసుకో గలరని మనవితో విన్నవించు కుంటున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, సీఐటీయూమండలకార్యదర్శిగుర్రం.లాజర్, మండలం అధ్యక్షుడు బోస్ రాజేంద్రప్రసాద్, మండల ప్రచార కార్యదర్శి కుమ్మం రాజు, నముండ్ల శ్యామ్ ప్రకాష్లు పాల్గొన్నారు



## అతివలకు అండగా

# సఖి వన్ స్టాప్ సెంటర్

- బాధిత మహిళల రక్షణ సమస్యల పరిష్కారం కోసం సఖి సెంటర్ ఏర్పాటు
- టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సాయం పొందండి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల - నవభూమి :** అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్ ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ను జిల్లా ఎస్పీ సోమవారం సందర్శించారు. లైంగిక వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, అక్రమ సంబంధాలు, ఈవ్ టీజింగ్, బెదిరింపులు, మహిళల అక్రమ రవాణా, సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు, మాదకద్రవ్యాలకులోన్కై హింసించడం, ఇంటి నుంచి గెంటేయడం, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా 181కు కాల్ చేయవచ్చుననని ఎస్పీ తెలిపారు. పిర్యాదు తీవ్రతను బట్టి సఖీ కేంద్రంలో సోషల్ కౌన్సెలర్, లీగల్ కౌన్సెలర్లు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరం అయితే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివల సమస్యల సత్వర పరిష్కారానికి, రక్షణ కల్పించేందుకు 2024 సెప్టెంబర్ నెలలో బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇందులో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారన్నారు. మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. మహిళల ఒంటరిగా ఉండి ఆశ్రయం కావలసి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే తక్షణం సఖి వన్ స్టాప్ సెంటర్లో ఆశ్రయం కల్పిస్తారన్నారు. గరిష్టంగా 5 రోజుల వరకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 32 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు లోపు ఆపైబడిన వారు ఎవరైనా సంప్రదించవచ్చునన్నారు. వారికి ఐదు రోజులు పాటు ఆశ్రయం కల్పించడంతోపాటు భోజనం ఇతర వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందు ఏర్పాటు చేసిన గదులు, వంటగది, కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ చెకప్ రూమ్, స్టాఫ్ రూమ్లను ఎస్పీ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయం కోసం వచ్చిన బాధిత మహిళల సమస్యలు పరిష్కరిస్తున్న విధానం గురించి సిబ్బందిని ప్రశ్నించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిస్కారం కోసం సఖి వన్ స్టాప్ సెంటర్ ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సహృదయభావనతో వ్యవహరిస్తూ బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషిచెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషారాణి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

- బంజారా జాతికి సంత్ సేవలాల్ చేసిన సేవలు మర్చిపోలేనివి
- బంజారా సేవా సంఘం అధ్యక్షుడు లావూడియా రమేష్ నాయక్





**కాటారం,ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం రోజున శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బంజారా సేవా సంఘం అధ్యక్షులు లావూడియా రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సావాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.అధ్యక్షులు లావుడియా రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతికి సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మర్చి పోలేనివని కొనియాడారు.బంజారా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ తన జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని అన్నాడు. అనంతరం భోగ్ బండారో కార్యక్రమం,గిరిజన సంప్రదాయ నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాటారం సేవా సంఘం సభ్యులు పోరిక రాజారాం నాయక్, హట్కర్ రాములు నాయక్,జరుపుల హరినాయక్, హోట్కార్ రమేష్ నాయక్,భూక్య రవి నాయక్, పాడ్య రాజు నాయక్,కోర్ర రాము నాయక్,హోట్కర్ సక్కారం నాయక్,లావుడియా జగన్ నాయక్, భూక్య రవీందర్ నాయక్,హోట్కార్ దేవు నాయక్, అజ్మీరా జైపాల్ నాయక్,అజ్మీరా గోపి నాయక్,కొర్ర రాంచంద్ నాయక్,ఆలోత్ భోజ్య నాయక్,బానోతు భాస్కర్ నాయక్, జితేందర్ నాయక్, ముకులోత్ పరం సింగ్ నాయక్, జరుపుల కిషన్ నాయక్, హోట్కర్ విఠల్ నాయక్,ఆలోత్ ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.